<u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.06.08.2024.

## <u>తక్కువ ధర కు కారు ఇప్పిస్తానని మోసం చేసిన నిందితునికి 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం వారు.</u>

ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ లో నమోదైన క్రైమ్ నెంబర్:242 /20 22 u/s,420,506,509 ఐ.పి.సి కేసులో నిందితుడైన రామాయణపు వెంకటాదిత్య, వయస్సు 34. సంవత్సరాలు పై నేరం ఋజువైనందున ది: 06. 08.2024వ తేదీన నిందితునికి మూడవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు 2 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ 5000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ సత్యనారాయణ పురం శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఫిర్యాది వద్దకు ముద్దాయి అయిన రామాయణపు వెంకటాదిత్య వచ్చి తను టాటా కంపెనీ ఇన్సూరెన్స్ ఏజెంట్ గా పరిచయం చేసుకొని తక్కువ ధరకు టాటా హరియర్ కారు ఇప్పిస్తానని చెప్పి విడతల వారీగా మొత్తం 13 లక్షల రూపాయలు ఫిర్యాది వద్ద నుండి తీసుకున్నాడు. అనంతరం ఫిర్యాది కారు గురించి అడగగా చాలాసార్లు మాట దాటవేస్తూ ఉండేవాడు ఒకసారి కారు గురించి నిలదీయగా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని అన్నాడు. అంతట ఫిర్యాది మోసపోయానని గ్రహించి సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ దుర్గా భవాని గారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారుఈ దర్యాప్తులో బాగంగా నిందితుడైన రామాయణపు వెంకటాదిత్య, వయస్సు:34. సంవత్సరాలు ను అరెస్ట్ చేసి న్యాయస్థానం నందు హాజరుపరచడం జరిగింది.

విచారణ అనంతరం, రామాయణపు వెంకటాదిత్య, వయస్సు 34. సంవత్సరాలు పై నేరం ఋజువైనందున ది.06.08.2024 వ తేదీన నిందితునికి మూడవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు శ్రీమతి నామాల జ్యోతి గారు నిందితునికి 2 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 5000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి ఉమావతి గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ గారు సత్య శ్రీనివాస్ గారు, అప్పటి సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ మహిళాఎస్.ఐ. శ్రీ శ్రీ దుర్గా భవాని గార్ల పర్యవేక్షణలో 08 మంది సాక్షులను కోర్టులో విచారించడం జరిగింది.